# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 30 ఏప్రిల్ 2025





# కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జిల్లాలలో ప్రగతి పరుగులు

- రాష్ట్రంలోనే ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ఏడుపాయల మెదక్ చర్చి లకు 100 కోట్ల నిధుల మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే
- గత పాలకులు పదేళ్లపాటు అభివృద్ధి పూర్తిగా విస్మరించారు
- కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన





భూమాత తో అన్ని భూ సమస్యలు పరిష్కారం : మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మిగతా 4లో

## భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా

*కలెక్టర్ వల్లూరు క్రాంతి అదనపు కలెక్టర్ డి.మాదురి, ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి*





మిగతా 4లో

# తగ్గేదే లే.. అంటున్న అక్రమ కల్ప స్మగ్లర్లు



- అధికారుల జాడ ఎక్కడ అంటున్న ప్రజలు
- పచ్చని చెట్లపై గొడ్డలి వేటు
- పర్యావరణానికి రక్షణ ఏది ?
- అందరి అండదండలు ఉన్నాయి అంటున్న కల్ప స్మగ్లర్లు
- పుష్ప సినిమా తలపిస్తున్న అక్రమ కల్ప రవాణా



స్మగ్లింగ్...

- యతేచ్చగా కల్ప రవాణా చేస్తున్న అక్రమార్కులు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు

మిగతా 8లో

## చెరువుల సర్వే వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మెదక్ జిల్లాలో హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న తూప్రాన్, మనోహరాబాద్, నర్సాపూర్, శివంపేట మండలాల పరిధిలో చెరువుల సర్వే వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ చెరువుల సర్వే నిర్వహణపై సంబంధిత ఏడి సర్వే శ్రీనివాస్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు సంబంధిత తాసిల్దారులు సర్వేర్లతో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ వారి ఆదేశాలు సూచనల మేరకు జిల్లాలో హెచ్.ఎం.డి. ఏ పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో 538 చెరువుల సర్వే నిర్వహణపై సమీక్షించడం జరిగిందని లక్ష్యాలకు అనుగుణంగా త్వరితగతిన సర్వే పూర్తి చేసి నివేదికలు అందజేయాలని అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దారులు, ఇరిగేషన్ ఏఈలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
బుధవారం
30 ఏప్రిల్ 2025

# కాలుష్య కోరల్లో మల్లేపల్లి చెరువు

**- రోగాల బారిన పడుతున్న గోపులారం గ్రామస్తులు - పాడైపోతున్న వ్యవసాయ పంటలు**

**- పట్టించుకోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు**



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి చర్ల గోపులారం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బీర్ లిక్కర్ కంపెనీలకు సంబంధించి వేస్ట్ వాటర్ కలుషిత వాటర్ ఆయా బీర్ కంపెనీల నుంచి నీటిని మల్లేపల్లి చెరువులోకి వదులుతున్నరు .ఆ కలుషిత నీటి వల్ల చెరువులో చేపలు గతంలో చనిపోవడం జరిగింది , మల్లేపల్లి చెరువులో ఉన్నటువంటి చెట్లు ఎండిపోయాయి , ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పత్రికలలో కథనాలు వచ్చిన ఆయా కంపెనీల యజమానులు కలుషితమైన నీళ్లను చెరువులోకి వదలడం మానేయడం లేదు. ఆ నీరు మల్లెపల్లి చెరువులోకి వచ్చి అక్కడి నుంచి మల్కాపూర్ పెద్ద చెరువులోకి వెళుతున్న విషయం అధికారుల దృష్టికి గతంలో తీసుకుపోవడం జరిగింది ఆ వాటర్ వల్ల నీరు కలుషితం కావడం జరుగుతుంది. చర్ల గోపులారంలో మంచినీటి బోర్ లో కూడా నీళ్లు కలుషిత కావడం జరుగుతుంది. మల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మంచినీటి బోర్లు కూడా కలిసితం అవడం జరుగుతుంది. అదేవిధంగా మల్లేపల్లి ,గుంతపల్లి ,గొల్లపల్లి, గ్రామాల మధ్యలో రబ్బర్ కంపెనీలు ఏర్పాటు చేసి వాటి వల్ల వాయు పులుషం రావడం వల్ల ఎంతోమంది అనారోగ్యానికి గురవుతున్నారు. చర్ల గోపులారం మల్లేపల్లి గ్రామాల్లో మంచి నీరు కలుషితమవడం వల్ల గోపులారం గ్రామ ప్రజలు అనారోగ్య బారిన పడుత ఉన్నారు ఆ నీరు తాగడం వల్ల మోకాళ్ల నొప్పులు కీళ్లనొప్పులు జ్వరాలు రావడంతో అనారోగ్య పాలవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు బీరు కంపెనీల యజమానులపై రబ్బర్ కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామ ప్రజలు రైతులు డిమాండ్ చేశారు

బీర్ కంపెనీల కింద ఉన్న పొలాల్లో పంటలు దెబ్బతిని ఎంతోమంది రైతులు నష్టాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ గారు మండల అధికారులు తగు చర్యలు తీసుకొని కొండాపూర్ మండల మల్లేపల్లి గుంతపల్లి గొల్లపల్లి తేర్ పోల్. గోపులారం. మల్కాపూర్ గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు . మల్లేపల్లి చెరువు నుంచి వర్షాకాలంలో పైనుంచి వాగులు రావడం వల్ల వరదలు రావడం వల్ల అలుగు పొంగి మల్కాపూర్ పెద్ద చెరువులోకి నీరు రావడం . వల్ల మల్కాపూర్ చెరువు కింద ఉన్నటువంటి గ్రామాలకు కూడా ఆ కలుషితం నీరు రావడం జరుగుతుంది.మరి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కాలుష్య నియంతన బోర్డు వారు నీటి కాలుష్యం నియంత్రణ అధికారులు అధికారులు తగు చర్యలు తీసుకొని బీరు కంపెనీలకు చుట్టుపక్కన ఉన్న గ్రామ ప్రజలకు రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి బీరు కంపెనీలు, మరియు రబ్బరు కంపెనీలో యజమానులపై చర్యలు తీసుకుని కలుషితమైన వాటర్ ను ఈటిపి ప్లాంట్లు ఏర్పాటు చేసుకొని ట్రీట్మెంట్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రభుత్వ అధికారులు బీర్ కంపెనీలు మరియు రబ్బర్ కంపెనీలో యజమానులపై చర్యలు తీసుకోకపోతే చుట్టుపక్కల గ్రామాల ప్రజలను చైతన్యపరిచి వివిధ కుల సంఘాలతో , ప్రజా సంఘాలతో,మాట్లాడి పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీలను ఏకం చేసి రాబోవు రోజుల్లో కార్యచరణ సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు ఉన్నత అధికారులు స్పందించి వెంటనే కాలుష్య జలాలపై చర్యలు తీసుకొని రోగాల బారిన పడుతున్న ప్రజలను కాపాడాలని చెరువును రక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పట్ల గ్రామస్తుల ఆగ్రహం

**- అర్హులైన వారికి ఇల్లు కేటాయించాలని గ్రామస్తుల డిమాండ్**

**- గ్రామ పంచాయతీ అధికారులతో గ్రామస్తుల వాగ్వాదం**



మద్దూర్/మేజర్ న్యూస్:ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన మండలంలోని లింగాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు చోటుచేసుకుంది. గ్రామంలో అర్హులైన వారికి కాకుండా అనార్హులైన వారి పేర్లు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో రావడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి, రాజు మండల ఎంపీఓ వెంకటేశ్వర్లు లతో గ్రామస్తులు గ్రామపంచాయతీ ముందు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అనే సంక్షేమ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా అర్హులైన నిరుపేదలకు అందాల్సిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు అందనిపలంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలో పారదర్శకంగా సర్వే చేయించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామంలో ఆందోళన చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ విషయంపై మండల ఎంపీఓ గద్ద వెంకటేశ్వర్లను వివరణ కోరగా పై అధికారుల నుండి వచ్చిన ఇండ్ల జాబితా ప్రకారం సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో తమకు గాని పంచాయతీ కార్యదర్శి ది గాని ఎలాంటి ప్రమేయం లేదన్నారు. పై అధికారులు ఇచ్చిన జాబితా ప్రకారం పారదర్శకంగా సర్వే చేస్తున్నామని వారు వివరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి అర్హులైన ఇండ్లు నిర్మించుకున్న వారికి

**ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చాలి : కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి**



కొండాపూర్ మేజర్ న్యూస్:– ప్రజా ప్రభుత్వం మన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డప్పటినుండి అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చి అందరికీ లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉ ద్యమకారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 120 గజాల లోపు ఇండ్లు కట్టుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించాలని చేదోడు వాదోడుగా ప్రభుత్వం అండగా ఉ ంటూ వారికి ఆసరాగా 5 లక్షల రూపాయల సహాయాన్ని అందజేయాలని కోరారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన వారికి ఇండ్లు ఇవ్వలేదని మన ప్రభుత్వం అయినా వారికి అవకాశం కల్పించాలని కోరారు. అర్హుల జాబితాలో చేర్చి ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల లబ్ధిదారులకు మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ. జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని అర్హులైన వారందరికీ సొంతింటి కలను నెరవేర్చాలని నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు .

# దుబ్బాక తాలూకా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు

**: అధ్యక్షుడుగా కటకం రాజ మనోహర్ శర్మ**



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులోని మార్కండేయ దేవాలయంలో తాలూకా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు జరిగాయి.ఇందులో భాగంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా కటకం రాజ మనోహర్ శర్మ ప్రధాన కార్యదర్శిగా ఆకారం చంద్ర శేఖర్ శర్మ కోశాధికారిగా విఠాల చంద్రశేఖర్ శర్మ ఉపాధ్యక్షులుగా వేలేటి రామక్రిష్ణ శర్మ చప్పి విశ్వ ప్రసాద్ శర్మ సంయుక్త కార్యదర్శులుగా చిలమకూరి సురేష్ ఆకారం శ్రీనివాస్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**: సిపిఎం మండల కార్యదర్శి ఎండి షఫీ**

మద్దూర్/మేజర్ న్యూస్ : మే 1న నిర్వహించే 139 వ ప్రపంచ దేశ వ్యాప్త కార్మిక మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మద్దూర్ మండల కార్యదర్శి ఎండి షఫీ అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలో ని పలు గ్రామాలలో పార్టీ నాయకులను వివిధ రంగాల కార్మికులను కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చింది అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించవద్దని ఐదు సంవత్సరాలుగా పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీని అన్నారు. ఐదు సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ వాటిని అమలు చేసే



కార్మిక హక్కులను పూర్తిగా హరించే యత్నం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి కనకయ్య, గూడ రాజయ్య, పిట్టల నరేష్, దయ్యాల కనకయ్య, రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ సమాజం చౌకి మఠం వారి ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం చౌకి మఠం శ్రీ జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ నందు శ్రీ మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 4 నుండి 30 వరకు వివిధ రకాల సేవ, పోటీ కార్యక్రమాలు నిర్వహించినట్లు అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. అదేవిధంగా అతి ప్రాచీనమైనటువంటి మల్ల యుద్ధము కుస్తీ పోటీలు ఈ సంవత్సరము సదాశివపేట చౌకి మఠం యందు నిర్వహించినట్లు మల్లన్న తెలియజేశారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ కనుమరుగు అవుతున్న కుస్తీ పోటీలను సమాజం పక్షాన ఈరోజు మంగళవారం నాడు నిర్వహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. ఈ పోటీ కార్యక్రమానికి కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతం నుండి పోటీదారులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీ కార్యక్రమం లో ప్రథమ బహుమతి గా 50 గ్రాముల వెండి ద్వితీయ బహుమతిగా 30 గ్రాముల వెండి తృతీయ బహుమతిగా 20 గ్రాముల వెండి ఆభరణాలను వారికి అందజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బడగామ శ్రీశైలం, కోశాధికారి పులుమామిడి



వీరేశం, ఉపాధ్యక్షుడు గంటతల బసవరాజ్, ఉల్లిగడ్డ నాగన్న, సంగమేశ్వర్, పులుమామిడి సుధాకర్, దూది రామశెట్టి, రాచన్న స్వామి, చందు స్వామి, తుమ్మలపల్లి శంకర్ నాగిశెట్టి, జంగం మహేష్ స్వామి, మల్లయ్య స్వామి, ఈశ్వర్, అశోక్ స్వామి, నాగభూషణం మరియు గౌరవ సమాజ సభ్యులు, పోటీ దారులు ప్రజలు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు - సాయి భాష

సంగారెడ్డి మేజర్ న్యూస్ : ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష, పట్నం మాణిక్యం యువసేన సభ్యులు అన్నారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిగ్గులేని రాజకీయాలు చేస్తున్నారు అని ఇది ప్రజాస్వామ్యం అని మర్చిపోయినట్టు ఉన్నారు అని ఆయన అన్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాక్షేత్రంలో, విద్యార్థుల పట్ల మా నాయకులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ పిలుపు మేరకు మంగళవారం వరకు, అకాడమీ పూర్తి అయినా కూడా 14 లక్షల,75 వేల మంది విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు




రీయింబర్స్మెంట్, 8000 కోట్లు రిలీజ్ చేయాలని, కలెక్టరేట్, ఆర్డీఓ ఆఫీస్, యం ఆర్ ఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ మేరకు ముందస్తు అరెస్టు చెయ్యటం ఇది సరికాదు అని, స్వార్ధపు రాజకీయాల కోసం విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రులతో చెలగాటం ఆడుతున్న ఈ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మా విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోతే తొందరలోనే గద్దె దింపే సత్తా మా విద్యార్థి నాయకులకు, విద్యార్థులకు ఉంది. మా విద్యార్థులతోనే సాధ్యమని చెప్పేసి ఈ రోజు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ అరెస్టులో భాగంగా విద్యార్థి సంఘం నాయకులు ప్రదీప్ గౌడ్, మనన్, నాని రోహిత్, ప్రవీణ్ చింటూ, నవాజ్, శ్రీవర్ధన గౌడ్, కాసిని మనీ తదితరులు అరెస్టు కావడం జరిగింది.

# క్షేత్రస్థాయి పరిశీలన వారసత్వ భూమి పట్టా మార్పిడి : తాసిల్దార్ బి.అశోక్

కొండాపూర్ మేజర్ న్యూస్: వారసత్వ పట్టా మార్పిడి( పౌతి) కోసం దరఖాస్తు చేసుకున్న వారి గ్రామాలలోకి వెళ్లి గ్రామస్తుల సమక్షంలో తాసిల్దార్ అశోక్ విచారణ చేశారు. ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. మంగళవారం కొండాపూర్,మన్సాన్పల్లి,గంగారం, సిహెచ్ కోనాపూర్,మల్లేపల్లి గ్రామాలలోని వారసత్వ పట్టా మార్పిడి( పౌతి) కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి గ్రామాల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి విచారణ అనంతరం నోటీసులు అందజేశారు. వారం రోజుల తర్వాత పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఎలాంటి అభ్యంతరాలు రాకుండా ఉంటే పట్టా మార్పిడి (పౌతి) చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు దారుని కుటుంబ సభ్యులు కానీ వారసత్వం నుండి ఇలాంటి అభ్యంతరాలు వచ్చినా రిజిస్ట్రేషన్ తిరస్కరించబడుతుందని తాసిల్దార్ అశోక్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని భూ సమస్యల



పరిష్కారం కోసం కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా రైతులు రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు ప్రక్రియ జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులకు కొదవలేదు




చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో ఆకునూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులకు కొదవలేదు. వారిని గుర్తించి తగు శిక్షణ అందిస్తే ప్రతిభావంతులుగా ఎదుగుతారని సెక్టోరియల్ అధికారి భేతి భాస్కర్ అన్నారు. కాగ్నిజెంట్ సాఫ్ట్వేర్ సంస్థ "ధ్యేయ" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని ఏడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహించి 40 మందిని ఎంపిక చేసి వారికి లాప్టాప్ లు అందించి వారికి ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తూ ఐఐటి జేఈఈ మొదలగు ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తుంది. ప్రతిరోజు సాయంత్రం ఐదు నుండి ఎనిమిది గంటల వరకు ఆన్లైన్ క్లాసులు నెలకు రెండుసార్లు గచ్చిబౌలి కాగ్నిజెంట్ కార్యాలయంలో ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తూ వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. విద్యార్థుల ఆసక్తి మేరకు డిగ్రీ, ఇంజనీరింగ్ పూర్తయ్యే వరకు ప్రోత్సహిస్తూ వారి సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఒక్క విద్యార్థిపై ఆరు నుండి ఏడు లక్షల వరకు ఖర్చు చేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. దీనికిగాను ఆకునూరు ఉన్నత పాఠశాల నుండి 2024 మరియు 2025 విద్యా సంవత్సరంలో ఇద్దరు చొప్పున విద్యార్థులు ఎంపిక అయ్యారు. వారికి ఆకునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు M ఐలయ్య గారు,చేర్యాల మండల విద్యాశాఖ అధికారి R కిష్టయ్య గారు సంస్థ తరపున ల్యాప్టాప్ లు అందించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అనుబంధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష పీఠాధిపతి చేతుల మీదుగా మాల ధారణ - హాజరుకానున్న దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి

సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక సంతోషిమాత దేవాలయంలో హనుమాన్ మాల దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా బుధవారం హనుమాన్ మాల దీక్ష ధారణ కార్యక్రమం జరుగుతుందని మాల ధారణ దీక్ష తీసుకోవాలనుకునే భక్తులు ఉదయం ఎనిమిది గంటల వరకు ఆలయానికి చేరుకోవాలని తెలిపారు ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ లు డాక్టర్ మాంకాల నవీన్ కుమార్,తమ్మిశెట్టి వీరేశంలు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలయ ప్రధానార్చకులు రామకృష్ణతో కలిసి మాజీ చైర్మన్ లు మాంకాల నవీన్ కుమార్,తమ్మిశెట్టి వీరేశంలు మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత దేవాలయ ప్రాంగణంలోనే ఉప ఆలయంగా హనుమాన్ స్వామి కొలువై ఉన్నాడని అభయాంజనేయ స్వామిగా పూజలందుకుంటున్నాడని ఇటువంటి దేవాలయంలో హనుమాన్ దీక్షా పీఠాధిపతి చేతుల మీదుగా మాల ధారణ చేసుకోవడం అదృష్టంగా భావించాలన్నారు. బుధవారం అర్ధ మండల దీక్ష ధారణ కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దుర్గాప్రసాద్ స్వామి పూర్వీకులు సైతం హనుమాన్ ఉపాసకులని వారి తదనంతరం దుర్గాప్రసాద్ గురూజీ హనుమాన్ దీక్షను గత 40 సంవత్సరాల క్రితం ప్రారంభించి నేడు విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు. దీక్ష ప్రారంభంలో సిద్దిపేటలో ఒక ఆరుగురు మాత్రమే మాలధారణ చేశారని అటువంటిది నేడు వందలు,వేల



సంఖ్యలో హనుమాన్ దీక్ష ధారణ భక్తుల సంఖ్య పెరుగుతుందని ఇది మన ఆధ్యాత్మికతకు శుభ సూచకమన్నారు. సుందరకాండ పారాయణం చేసినా,విన్నా ఎంతో పుణ్యమని అన్నారు. అలానే బుధవారం అక్షయ తృతీయ రోజున 108 కళశాలతో స్వామివారికి అభిషేకం,సుందరకాండ పారాయణం,హవనం మూడు రోజులుగా నిర్వహిస్తూ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని మహా పూర్ణాహుతి నిర్వహించి స్వాములకు,భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతామని కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాచం కాశీనాథ్,టీఎన్జీఒల సంఘం జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ స్వామి,పూర్వ పాలక మండలి సభ్యులు చింత సంతోష్ కుమార్,సొప్పదండి రాము, కొమరవెల్లి కళ్యాణి,గందే మాధురి,మధుసూదన్ శర్మ,సిబ్బంది శంకర్,వాసు తదితరులు పాల్గొన్నారు.

# మిలిగిరిపేట గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నిరుపేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిది, అనారోగ్య కారణాలతో ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. దానిలో భాగంగా మంగళవారం నాడు సదాశివపేట మండలం, మిలిగిరి పేట గ్రామంలో బూర్గుల నరసింహారెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, గ్రామస్తులు సుభాన్ రెడ్డి, మల్లారెడ్డి, అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

## చలకాని వెంకట్ యాదవ్




అమీన్ పూర్ మేజర్ న్యూస్ : యాదవ్ విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధులుగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకని వెంకట్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యాదవులు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాణించే విధంగా ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బేరి రామచంద్ర యాదవ్, డాక్టర్ బండారు పాండురంగారావు, జయలక్ష్మి యాదవ్, జిల్లా అధ్యక్షులు తోకల రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల గట్టు నాగయ్య, ఆవుల వెంకటేష్ యాదవ్, శివకుమార్ యాదవ్, సురేష్ యాదవ్, బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.రైతుల పాలిట శాపం

**- విద్యుత్ లైన్ ఏర్పాటుకు 17 వేల రూపాయలు తీసుకొని రెండేళ్లయిన లైన్ ఏర్పాటు చేయని లైన్మెన్ మధు సార్ల ఖర్చులు ఉంటాయని అదనంగా మరో 3వేల రూపాయలు నిర్లక్ష్యం వహించిన లైన్మెన్ పై చర్యలు తీసుకోవాలని రైతు ఆగ్రహం**

కొండాపూర్ మేజర్ న్యూస్: బోరుబావి వద్దకు విద్యుత్ లైన్ కావాలని డిడి కొరకు 17వేల రూపాయలు ఫోన్ పే 3000 రూపాయల నగదు తీసుకొని దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యుత్ ఏర్పాటు చేయని పరిస్థితి... వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామానికి చెందిన మందుల గోపాల్ తండ్రి అంజయ్య అతను సర్వే నెంబరు 2522లో రెండు బోర్లు వేసుకున్నాడు. ఈ గ్రామానికి లైన్మెన్ మధు ఉండడంతో మాకు కరెంటు స్తంభాలు విద్యుత్ లైన్ కావాలని అడగగా డిడి కట్టాల్సి ఉంటుంది దానికి 17వేల రూపాయలు ఖర్చు అవుతాయని రైతు గోపాల్ కు తెలపడంతో తన కుమారుని ఫోన్ పే లో నుండి ఫిబ్రవరి 11 2023 సంవత్సరం లో 9989867303 ఫోన్ నెంబర్ కు 17,000 పంపాడు అప్పటినుండి నేటి వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయలేదు. గ్రామాల్లోకి లైన్మెన్ వచ్చినప్పుడు బాధిత రైతు రెండు సంవత్సరాల నుండి అడగగా వారం తర్వాత వస్తాయి నెలరోజులు ఆగండి మీ కాగితాలు సరిగా లేవు ఎల్లాడితే పనులు కావు వచ్చేవరకు ఓపిక పట్టాలి వంటి మాయమాటలు చెప్పి రెండు సంవత్సరాలు గడిపాడు. రైతుల పాలిట ఇంత నిర్లక్ష్యం వహించిన లైన్మెన్ పై మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేశారు. మండల విద్యుత్ అధికారి వివరణ డిడి అమౌంటు ఎంత ఉంటే అంతే తీసుకోవాలి డిడి 5000 నుండి 7000 మధ్యలో ఉంటుంది పై అధికారుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేయకూడదు 2023లో నేను కొండాపూర్ మండలానికి రాలేను విచారణ చేసి చర్యలు తీసుకుంటాను.





# కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జిల్లాలలో ప్రగతి పరుగులు

**◆ రాష్ట్రంలోనే ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ఏడుపాయల మెదక్ చర్చి లకు 100 కోట్ల నిధుల మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే ◆ గత పాలకులు పదేళ్లపాటు అభివృద్ధి పూర్తిగా విస్మరించారు ◆ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూమాత తో అన్ని భూ సమస్యలు పరిష్కారం : మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జిల్లాలలో ప్రగతి పరుగులు తీస్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ సాయి కుమార్, జాతీయ యువజన మాజీ ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్ హాజరైన ఈ సమావేశం డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సంస్థాగత ఎన్నికల పై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని జిల్లాలో ప్రగతి పరుగులు పెడుతుందని వివరించారు. రాష్ట్రంలోనే ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ఏడుపాయలకు ఇప్పటివరకు సీఎం హోదాలో ఎవ్వరు రాలేదని, కానీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి ఏడుపాయల, చర్చి అభివృద్ధికి వందల కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. గత పాలకులు పదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, కానీ కాంగ్రెస్ వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రజలకు తెలుస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన ధరణి కేసీఆర్ కుటుంబానికి మాత్రమే పని చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ మాతతో అన్ని భూ సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 22 వేల కోట్లు ఏకకాలంలోనే రైతు



రుణ మాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితో బీఆర్ఎస్ ఆగమాగం అవుతుందని, రజతోత్సవ సభ కూడా పూర్తిగా ఫెయిల్ అయిందని విమర్శించారు. మెదక్ ప్రజల కోసం మెడికల్ కళాశాల, సెంట్రల్ మెడికల్ స్టోర్, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ కళాశాల తీసుకువచ్చామని తెలిపారు. సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ కాంగ్రెస్ లో రెండు విధాల నేతలు, కార్యకర్తలు ఉన్నారని, ఎన్నికలు ముందు వచ్చిన, గతంలో ఉన్నవారు ఉన్నట్టు అన్నారు. పార్టీ కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కోసం పదవుల కోసం దరఖాస్తులు తీసుకుంటామని చెప్పారు. పార్టీ నియోజకవర్గంలో రెండు బ్లాక్ గా ఏర్పాటు చేసి పదవులు ఇచ్చేలా అధిష్టానం కృషి చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉండి పార్టీకోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరు పదవులు పొందాలన్న ఉద్దేశ్యంతో పదవులకు దరఖాస్తులు తీసుకుని, పరిశీలన చేస్తామని చెప్పారు. ఇందులో ప్రతి ఒక్క కార్యకర్త దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఆవుల రాజిరెడ్డి, సుఖాసిని రెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సుప్రభాత రావు, పల్లె రామచందర్ గౌడ్, చంద్ర పాల్, ఒంటరి రాజేందర్ రెడ్డి తో పాటు నేతలు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా

## కలెక్టర్ వల్లూరు క్రాంతి అదనపు కలెక్టర్ డి.మాదురి, ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'భూ భారతి' చట్టం (భూమి హక్కుల రికార్డు -2025) మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాదురి నా,ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం జిల్లా



కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పొరపాట్లకు తావు లేకుండా భూభారతి చట్టం తీసుకువచ్చాం పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోటాను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు



ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూభారతి చట్టం తెచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించిన సర్వే చేసి కొలతలు హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో 'భూధర్' కార్డు తీసుకొస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మరియు నా,ఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి మరియు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు నారాయణఖేడ్ మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు, పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జొన్నలు కొనుగోలు కేంద్రం

## ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామ%శీ%లో మంగళవారం జొన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన పంటను మద్దతు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణీ పోర్టల్ వలన రైతులు మరియు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ధరణి పోర్టల్ మొత్తం తప్పుడు తడకలు ఉన్నాయని దాన్ని సరిచేయడనీకే కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు భూ భారతి ని తీసుకొనివచ్చామని భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలను కూడా పరిష్కారం అయ్యేందుకు సులువుగా ఉంది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడరు ఈ కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ అధికారులు, నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామల పెద్దలు కృష్ణమూర్తి మాజీ జెడ్పిటిసి గుండు మోహన్ సీనియర్ నాయకులు వినోద్ పటేల్ మరియు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను అణచలేరు

## : బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి భాష




సంగారెడ్డి మేజర్ న్యూస్.....తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు, అధికారులు సిగ్గులేని రాజకీయాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలు మరచిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ, ఉద్యమాలను అణిచివేయాలన్న ప్రయత్నాలు అప్రజాస్వామికం.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు ఆర్. కృష్ణయ్య గారు, రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ గారి ఆదేశాల మేరకు ı అకాడమిక్ సంవత్సరం పూర్తయినా ఇప్పటివరకు 14 లక్షల 75 వేల మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ. 8000 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంఆర్ఓ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ముందస్తు అరెస్టులు చేయడం తీవ్రమైన నిర్బంధ చర్యగా ఖండిస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్తును స్వార్థ రాజకీయాల కోసం తాకట్టు పెట్టే ఈ ప్రభుత్వానికి మా హెచ్చరిక ı విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే, ప్రభుత్వాన్ని గద్దెదించే సత్తా మా విద్యార్థులకు ఉంది.ఈ ఉద్యమంలో విద్యార్థి నాయకులు ప్రదీప్ గౌడ్, మనన్, నాని, రోహిత్, ప్రవీణ్, చింటూ, నవాజ్, శ్రీవర్ధన్ గౌడ్, కాసిని మనీ తదితరులు అరెస్టు కావడం జరి గింది.విద్యార్థుల హక్కుల కోసం మా పోరాటం నిలకడగా కొనసాగుతుంది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

## : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ అధ్యయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బూరుగుపల్లి శివాయపల్లి కమలాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండేందుకే రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడంతోపాటు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు.. గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని చక్కదిద్దేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్ ఐకెపి ఎపిఎం గోపాల్.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు. నాయకులు నారా గౌడ్.. దాచా సంగమేశ్వర్.. కుంట్ల రాములు.. కుంట్ల శ్రీనివాస్.. సుభాష్ గౌడ్ పెరుమాండ్లు గౌడ్.. ఆయా గ్రామాలలో కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా రైతులకు పట్టేదారులకు మేలు జరగాలి : జిల్లా కలెక్టర్ మనో చౌదరి

ములుగు మేజర్ న్యూస్ : అత్యంత పారదర్శకంగా రైతులకు, పట్టెదార్లకు మేలు జరగాలని జిల్లా స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలన్నే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అన్నారు. ములుగు మండల కేంద్రంలోని కే ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన భూ భారతి చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలకి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం లోని



వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

గతం లో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది.

సాదా బైనామా లో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతి లో కొత్త చట్టం తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు తెలిపితే నివృత్తి చేస్తారు. రెవెన్యూ రికార్డు లో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టం లో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై మరియు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరి వద్ద డాక్యుమెంట్



వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం లో కల్పించారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లా లో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయి.

మనిషికి ఆధార్ భూమికి భూ దార్ కార్డ్ అని భూమి యొక్క హద్దులు GPRS లో పొందుపరిచే విధంగా పగడ్బండిగా ఉంచడం లో ఈ చట్టం భూ దార్ కార్డ్ ఉపయోగపడుతుందని దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈ చట్టం లో ఉంది. ఇక్కడ విచ్చేసి రైతులు, పట్టెదార్లు, ప్రజాప్రతినిధులు యొక్క సలహాలు సూచనలు అందించిన ప్రతిదీ ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వో ఆరిఫా వంటిమామిడి మార్కెట్ కమిటి చైర్మన్ విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా తాజా మాజీ జెడ్పిటిసి తాజా మాజీ ఎంపిటీసీలు తాజా మాజీ ఆయా గ్రామాల సర్పంచులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'భూభారతి'తో భూ సమస్యల పరిష్కార మార్గం సులభం

## ● రెవెన్యూ అధికారులకే పూర్తి స్థాయిలో అధికారాలు ● ప్రతి భూమికి భూధార్ నంబర్

## : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

అందోల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. మంగళవారం వట్‌పల్లి, జోగిపేట మండలాల్లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆమె హజరై ప్రసంగించారు. జనవరిలో అమల్లోకి వచ్చి మూడు నెలల వ్యవధిలోనే భూభారతి విధివిధానాలు అమల్లోకి రావడంతో పాటు పోర్టర్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతిలో అధికారాల వికేంద్రీకరణ, పౌతి కోసం నోటిసు విధానం, సత్వర న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ధరణిలోని లోటుపాట్లను తెలుసుకుని సవరణ చేసి రైతుల న్యాయం జరుగుతుందన్నారు. పట్టా భూములు నిషేధిత జాబితాలో ఉండడం, పట్టాదారు, భూముల తప్ప ఒప్పులను సవరించి రైతులకు మేలు చేకూరుస్తామన్నారు. మార్కెట్ విలువ రూ.5 లక్షల వరకు ఆర్‌డీవో స్థాయిలో, అంతకంటే ఎక్కువ విలువ కలిగిన భూముల సమస్యలను కలెక్టర్ స్థాయిలో పరిష్కరించబడతాయన్నారు. ఈ కొత్త రెవెన్యూ చట్టంపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహనను కల్పించేందుకు మండలాల వారీగా సదస్సులను చేపడుతున్నామన్నారు. గతంలో భూ సమస్యల కోసం సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేందని, ప్రస్తుతం భూభారతితో అధికారులతోనే సమస్యలు పరిష్కామవుతాయన్నారు. భూముల సరిహద్దులను సైతం జీపీఎస్ సిస్టమ్‌తో భూభారతి ద్వారా హద్దులు తెలుసుకునేందుకు వీలుందన్నారు. ప్రతి భూసమస్యకు గైడ్ లైన్ ఉందని, 2014 కంటె ముందు తెల్లకాగితాలపై కొనుగోలు చేసిన భూములను సాదాబైనామా ద్వారా 2020లో దరఖాస్తులు చేసుకున్న వారికి



ఆర్‌డీవో స్థాయిలో పరిష్కారమవుతాయన్నారు. రైతులకు ఉచిత న్యాయ సేవ అందించాలన్న ఉద్దేశ్యంతో మండల, జిల్లా లీగల్ సెల్ సేవా సమితి ద్వారా న్యాయం పొందవచ్చునన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు చోరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయాధికారి శివ ప్రసాద్, రాష్ట్ర మార్క్ ఫేడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, ఆర్‌డీవో పాండు, మండల స్పెషల్ ఆఫీసర్ గీతా, ఏడీఏ రమాదేవి, అక్సాన్‌పల్లి సోసైటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, తహశీల్దార్ ఉమా శంకర్, డిప్యూటీ తహశీల్దార్ మధుకర్‌రెడ్డి, కమిషనర్ తిరుపతి, ఎంపీడీవో రాజేష్, ఏవో శ్రీహరి, అత్మకమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, యాదయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, మాజీ సర్పంచ్‌లు అశోక్, ప్రదీప్‌గౌడ్, శివరాజ్ నాయకులు హనుమంతు, మధుసూధన్‌రెడ్డి, పృథ్వీరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలలో భాగంగా కుస్తీ పోటీలకు విశేష స్పందన

## విజేతలకు వెండి కంకణాల బహుమతి - పిల్లోడి విశ్వనాథం



సంగారెడ్డి మేజర్ న్యూస్ .....శ్రీ జగద్గురు పంచ ఆచార్య బసవ సేవాసదన్, ఈ రోజు మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కుస్తీ పోటీలకు మల్లయుద్ధప్రేమికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మల్లయుద్ధకారులకు ప్రముఖ సేవాకర్త, బసవసేవాసదన్ ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథంతన స్వంత నిధులతో విలువైన వెండి కంకణాలను బహుమతిగా అందించారు. ఇందులో: మొదటి బహుమతి: 50 గ్రాముల వెండి కంకణం, రెండవ బహుమతి: 30 గ్రాముల వెండి కంకణం, మూడవ బహుమతి: 20 గ్రాముల వెండి కంకణం విశ్వనాథం గారికి సేవా మనోభావానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఉత్సవాల్లో భాగంగా మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో ప్రజలు, ఔత్సాహికులు పాల్గొని మహాత్మా బసవేశ్వర జయంతిని మరింత వైభవంగా నిర్వహించేందుకు ఆహ్వానం పలుకుతున్నాము.

# ప్రాణాలను హరించే ఈ కంపెనీ మాకొద్దు

**– నూతన కంపెనీ నిర్మాణ పనులను అడ్డుకుని చందంపేట గ్రామస్థుల నిరసన**





చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : ప్రజల ప్రాణాలను హరించే రసాయన పరిశ్రమ ఏర్పాటు చేయొద్దు అంటూ చందంపేట గ్రామప్రజలు నిరసన కంపెనీ ముందు నిరసన వ్యక్తం చేశారు మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో ఇటీవల నూతన కంపెనీ ఎమ్మెస్ ఫ్యాక్టిక్ అనే కంపెనీ నిర్మాణ పనులు చందంపేట గ్రామ ప్రజలు అడ్డుకున్నారు ఇప్పటికే మా గ్రామంలో రసాయన కంపెనీ తో ఇబ్బందులు పడుతున్నామని మరొక కంపెనీ చేపడితే గ్రామం వల్లకాడవుతుందని నూతన కంపెనీ గ్రామానికి 300 మీటర్ల దూరంలో ఉందని ఇప్పటికే కాలుష్యంతో గ్రామంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికే గ్రామంలో బోరు నీళ్లు కలుషితం సంబంధిత అధికారులు స్పందించి కంపెనీ నిర్మాణ పనులు అడ్డుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

అధికార యంత్రాంగం స్పందించ క పోతే ఆందోళన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# నేడు జిన్నారంలో భూభారతి అవగాహన సదస్సు

## కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

జిన్నారం మేజర్ న్యూజ్:ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి అవగాహన సదస్సు జిన్నారం మండలంలో కలెక్టర్ చేతుల మీదుగా మంగళవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తాసిల్దార్ బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమానికి రైతులు, నాయకులు సకాలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు పోలీసులకు సహకరించాలి

## : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**– హిందూ ముస్లిం సంఘాల ప్రతినిధులతో జిన్నారంలో శాంతి సమావేశం**




జిన్నారం మేజర్ న్యూస్:ఇటీవల జిన్నారం గ్రామ సమీపంలోని తాంబేలు గుట్టపై ఉన్న శివుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన పాఠకులకు తెలిసిందే.ఈ మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం సంఘాల నాయకులతో శాంతి సమావేశాన్ని స్థానిక ఎన్ ఆర్ ఎస్ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. శాంతి భద్రతల స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. పోలీసుల పర్యవేక్షణలో అహర్నిశలు శాంతిభద్రత ల స్థాపనకు పాటుపడుతుందన్నారు. చట్టాన్ని ఎవరైనా చేతుల్లోకి తీసుకుంటే పోలీసులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఊరుకునేది లేదన్నారు. వాట్సాప్ గ్రూపులో ప్రత్యేక నిగా ఉంటుందని ఫార్వర్డ్ మెసేజ్లను గ్రూప్ లలో షేర్ చేయకూడదని సూచించారు. గ్రామంలో జరిగిన ఘటన సరిదిద్దుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపైనే ఉందని సూచించారు. ఇది ఒక మాయని మచ్చ అని, దీనిని గ్రామస్తులే సరి చేసుకోవాలని సూచించారు. ప్రార్థన మందిరాలు, దేవాలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి తగు విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ మత పెద్దలకు, గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సంజీవరావు, పటాన్చెరువు డిఎస్పి రవీందర్ రెడ్డి, సిఐలు నయీముద్దీన్, ఎం.రవీందర్ రెడ్డి, ఎస్సైలు నాగలక్ష్మి, సుభాష్, ఇందు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నేషనల్ ఏలిజిబిలిటీ కమ్ ఎంట్రాన్స్ టెస్ట్ (నీట్) పరీక్షను హైదరాబాద్ జిల్లాలో ఎంతో పకడ్బందిగా,పారదర్శకంగా నిర్వహించాలని ,ఆ దిశగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నీట్ పరీక్ష నిర్వహణపై సెంటర్ సూపరింటెండెంట్లు,సిటీ కో-ఆర్డినేటర్స్, వివిధ బ్యాంక్‌లు,అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర మాట్లాడుతూ జిల్లాలో మే,4న జరిగే నీట్ పరీక్ష నేపథ్యంలో 62 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 26609 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు, మే,4వ



తేదిన మధ్యాహ్నం 2.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఆ దిశగా అన్ని కేంద్రాలను ముందుగా తనిఖీచేసి, నివేదికను అందించాలన్నారు. పరీక్ష రోజున ఆర్టీసి అధికారులు ప్రత్యేకంగా పరీక్ష కేంద్రాల రూట్‌లలో బస్సులను నడపాలని,వికలాంగ అభ్యర్థులు ఇబ్బంది పడకుండా వీల్‌చైర్ తోపాటు క్రింది ఫ్లోర్‌లో పరీక్ష రాసేవిధంగా తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,అదనపు డిసిపి నరసింహరావు,ట్రాఫిక్ అదనపు డిసిపి రామదాస తేజావత్,వివిధ శాఖల అధికారులు,సెంటర్ సూపరింటెండె ంట్లు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృాషి చేస్తానని, సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా సంబంధిత అధికారులతో మాట్లాడి మౌలిక వసతులు కల్పించేందుకు కృాషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృాష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృాషి చేస్తామన్నారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగనున్న వివాహ వేడుకల కార్యక్రమాలలో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజల ప్రోత్సాహం మద్దతు తమకు వరంగల్ ఎల్కతుర్తి లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అపారమైన ఉత్సాహాన్ని ఎనలేని ఉత్తేజాన్ని ఇచ్చేందని 0 కూకట్పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా...వరంగల్ రజతోత్సవ సభ సూపర్ సక్సెస్ అయ్యిందని అన్నారు.. ఈ సభకు గ్రామగ్రామం నుండి ప్రజలందరూ తండోపతండాలుగా తరలి వచ్చారన్నారు.. దేశ చరిత్రలోనే వరంగల్ బిఆర్ఎస్ సభలాంటి మీటింగ్ ఏనాడు జరుగలేదు అని తెలిపారు.కెసిఆర్ సభ సక్సస్ తట్టుకోలేకనే ఆగమేఘాల మీద కాంగ్రెస్ మంత్రులు ప్రెస్ మీట్ పెట్టారు అని అన్నారు.జనాలు రాలేదు బాహుబలి సెట్టింగ్ అని కాంగ్రెస్ మంత్రులు అంటున్నారు..అని సిగ్గు, శరం ఉంటే వరంగల్ కాంగ్రెస్ కార్యకర్తలను అడగండి ఎన్ని లక్షల మంది ప్రజలు వచ్చారో... వారే చెప్తారని హితవు పలికారు. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసారు.20 హామీలు కూడా నెరవేర్చనీ కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ను విమర్శిస్తారా...అంటూ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారు. రేవంత్ సర్కార్ ఎన్ని అబద్ధాలు ఆడిన వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు. రజతోత్సవ సభకు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి వేలాది సంఖ్యలో తరలివచ్చి సభను విజయం చేసిన ప్రజలకు, , కార్పొరేటర్లకు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది

## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది అని, ప్రతి కార్యకర్త పదవుల కోసం కాకుండ పార్టీ బలోపేతానికి పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి, మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో టీపీసీసీ అబ్జర్వర్స్ పారిజాత నర్సింహా రెడ్డి, దుర్గం భాస్కర్, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డిల అధ్యక్షతన ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృాఎత స్థాయి సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ లోని పహాల్గామ్ ఉగ్రదాడిలో అమాయకపు పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించడం జరిగింది. ఏఐసీసీ, సిడబ్ల్యూసి అగ్రనాయకుల సమావేశంలో తీసుకున్న సంఘటీత్ సాల్ లో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ వునరనిర్మాణం, కాంగ్రెస్ పార్టీ బలోపేత నిర్ణయాల నేపథ్యంలో ఈసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మానంలో, కమిటీల ఏర్పాటులో క్షేత్రస్థాయిలో పరిశీలించి బస్తి స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ ప్రతిష్టాత్మక నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు సోనియ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీల ఆధ్వర్యంలో సిడబ్ల్యూసి సమావేశంలో సంఘటీత్ సాల్ లో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ వునరనిర్మాణం, కాంగ్రెస్ పార్టీ బలోపేత నిర్ణయాలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు ఉన్నత పదవులు ధక్కేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి వున్నారెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కార్పొరేటర్స్, మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ గోపి నగర్ దర్గా, చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు మరియు పలు సమస్యలను కార్పొరేటర్ దృాష్టికి తీసుకువెళ్లారు. స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డి తో కలిసి స్థానికవాసుల తో రచ్చబండ వేదికగా వారి ఫిర్యాదులను కార్పొరేటర్ రాగం స్వీకరించారు. ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...గోపి నగర్, నెహ్రూ నగర్ లలో



అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయిలో అభివృాఎద్ధి చేయాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీసీ రోడ్డు మంజూరు కాగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, దస్తగిరి, రవి, గఫూర్, అశోక్, రజాక్, ఖాజా, నాని, బాలస్వామి, చోటు, చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్, జగదీశ్, రాంచందర్, మహిళలు నిరూప, లక్ష్మి, కవిత, గౌసియా బేగం, స్వరూప రాణి, ఎల్లమ్మ, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జేయన్టీయుహెచ్ మహిళా జేఏసీ నూతన కమిటీ ఎన్నిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో జేయన్టీయుహెచ్ జేఏసీ జేఏసీ చైర్మన్ డా. బొట్ల బిక్షపతి అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన మహిళ కమిటీని ప్రకటించారు. అధ్యక్షురాలిగా డి. రచన, ఉపాధ్యక్షులుగా వి. రచన. సంధ్యా, కార్యవర్గ అధ్యక్షులుగా జాహ్నవి, సుష్మిత, కార్యదర్శులుగా శిరీష, శ్రావంతి, ప్రధాన కార్యదర్శిలుగా సాహితి ప్రియ, సుప్రియ, భార్గవి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఐశ్వర్య, శివాని, టెక్నికల్ సెక్రటరీ రిహారిక, సోషల్ సర్వీస్ సెక్రటరీ మధురిమ, కోఆర్డినేటర్లుగా స్ఫూరిత ఎంఎస్సీ, కె. శరణ్య బిటెక్, సింధు ఎంటెక్, సోషల్ మీడియా ఇంచార్జి స్నేహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సౌజన్యలను ప్రకటించారు. జేయన్టీయుహెచ్ జేఏసీ మహిళా కమిటీ సభ్యులు విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులకు అనుసంధానంగా పనిచేస్తు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యకు యూనివర్సిటీ అభ్యున్నతికి పాటు పడేందుకు మహిళా కమిటీ సభ్యులు విద్యార్థులతో మమేకమై మహిళా సాధికారత సాధించి అందరికీ ఆదర్శంగా పనిచేస్తారని తెలిపారు.

# గీతం విద్యార్థికి 1.4 కోట్ల వేతనం










హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సీఎస్ఈ విద్యార్థిని కారుమూరు ప్రియాంక రెడ్డి ప్రాంగణ నియామకాలలో ప్రతిష్టాత్మక అమెజాన్ కు, అత్యధిక గరిష్ఠ వార్షిక వేతనం ?1.4 కోట్లకు ఎంపికయ్యారు. గీతంలో తన ప్రయాణాన్ని ప్రియాంక గుర్తుచేసుకుంటూ,'నా కెరీర్ రూపొందించడంలో గీతం కీలక భూమిక పోషించింది. అక్కడున్న అత్యాధునిక ప్రయోగ శాలలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, విజ్ఞాన కేంద్రంగా విరాజిల్లుతున్న నాలెడ్జి రిసోర్స్ సెంటర్ (గ్రంథాలయం) వంటివి నా జ్ఞాన సముపార్జనకు ఎంతో ఉపకరించాయి. నేర్చుకున్న దానిని ఆచరణలో పెట్టే వీలు కలిగింది. దానికితోడు అక్కడున్న వాతావరణం సంక్లిష్టమైన ప్రాజెక్టులపై పనిచేయడానికి, పెద్ద డేటా సెట్ లను సమర్థంగా ప్రాసెస్ చేయడానికి వీలు కల్పించాయి' అని చెప్పారు. సమగ్ర కోడింగ్ శిక్షణ, మాక్ ఇంటర్వ్యూ సాధనాలు కోడింగ్, ఇంటర్వ్యూకు సిద్ధం కావడానికి తనకు ఎంతో సహాయపడ్డాయని ప్రియాంక తెలిపారు. 'నేను ఈ స్థాయి ఎదగడానికి సహకరించిన నా అధ్యాపకులు, మరీ ముఖ్యంగా ప్రాజెక్టు మార్గదర్శికి నా ప్రత్యేక కృతజ్ఞతలు' అని ప్రియాంక చెప్పారు. తన స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి, తాను కోరుకున్న ఉద్యోగం సాధించడానికి తోడ్పడిన గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) సేవలను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు.

## ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్‌కు కొత్త చైర్మన్‌గా రుచిర్ దీక్షిత్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలకు ప్రాతినిధ్యం వహించే ప్రముఖ సంస్థ ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్ (ఐఈఎస్ఏ) కొత్త అధ్యక్షుడిగా సిమెన్స్ ఈడీఏ ఇండియాలో వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న రుచిర్ దీక్షిత్‌ను నియమించింది. బెంగళూరులోని తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో జరిగిన వార్షిక సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈ సమావేశంలో 200 మందికి పైగా సభ్యులు, పరిశ్రమ ప్రముఖులు హాజరయ్యారు. 30 సంవత్సరాల అనుభవాన్ని కలిగిన రుచిర్ దీక్షిత్ ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమేషన్ రంగాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన నియామకంపై స్పందించిన ఆయన, "భారతదేశం ఈ రంగంలో ప్రపంచ శక్తి కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఈ బాధ్యత నాకు గౌరవంగా భావిస్తున్నాను. పరిశ్రమాభివృద్ధికి ఐఈఎస్ఏ ద్వారా నా వంతు కృషి చేస్తాను," అని చెప్పారు ఇంతకు ముందు ఐఈఎస్ఏ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ చందక్ మాట్లాడుతూ, "రుచిర్ దీక్షిత్ అనుభవం సంస్థ అభివృద్ధికి దోహదపడుతుంది. పరిశ్రమలో కొత్త దిశను తీసుకురాగల సత్తా ఆయనకుంది," అన్నారు. కొత్తగా ఐఈఎస్ఏ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కి నియమితులైన ఇతర సభ్యులు గా అక్షయ్ అగర్వాల్ (మీడియాటెక్) డా. హేమాంగ్ షా (అప్లైడ్ మెటీరియల్స్) దీప్ కుమార్ వజ్రామ్ (7రేస్) రఘు పనికర్ (కేన్స్ సెమికాన్) సందీప్ గుప్తా (అల్ఫావేవ్వ్ ) వేక్ త్యాగి (అనలాగ్ డివైసెస్) ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ కార్యదర్శి ఎస్. కృష్ణన్, సెమి సంస్థ అధ్యక్షుడు అజిత్ మనోచా తదితర ప్రముఖులు హాజరై పరిశ్రమ భవిష్యత్తుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కొత్త నాయకత్వంతో భారత్‌లో సెమీకండక్టర్ రంగం మరింత అభివృద్ధి చెందనుందని పరిశ్రమ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## సాంకేతిక విజ్ఞానంతో పాటు విద్యార్థులకు సృజనాత్మక అవసరం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి సృజనాత్మకతను పెంపొందించుకోవాలని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డి ఆర్ డి ఓ) శాస్త్రవేత్త సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అరోరా కాలేజీలో "అభివ్యక్తి%-%2025" పేరుతో నిర్వహించిన టెక్నో-మేనేజ్మెంట్ ఫెస్ట్‌ను హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మేరీ జెస్సికా, కాలేజీ ప్రిన్సిపాల్ ప్రదోశ్ చంద్ర పట్నాయక్, సుష్మలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాలు యువత సృజనాత్మకతను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలంటే విద్యార్థులు ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా వేదికలకు దూరంగా ఉండాలని, పుస్తకాల పఠనంపై ఎక్కువగా మొగ్గు చూపాలని సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మేనేజ్మెంట్ అంశాలపై విశదమైన అవగాహన కలిగి ఉండే వారు మాత్రమే భవిష్యత్తులో ప్రగతిపథంలో ముందుకు సాగగలరన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సునంద రాంప్రసాద్, ఎంసీఏ, ఎంబీఏ విభాగాధిపతులు విజయశ్రీ, ఆరిఫా బేగం తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి విద్యా కార్యక్రమాలు యువతలో కొత్త ఆలోచనలకు దారి తీసే వేదికలుగా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ తెలంగాణ కాంపిటీషన్ విజయం సాధించిన వారిని అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ షంషీగూడ ఇంద్రహిల్స్ కు చెందిన స్నేహ విద్యా సంస్థలు స్నేహ జిమ్ చైర్మన్ యం. రాజు, డబ్ల్యూ పిసి చైర్మెన్ రేఖ ఆధ్వర్యంలో డబ్ల్యూ పిసి స్టేట్ ఓపెన్ ఛాంపియన్షిప్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ కాంపిటీషన్లో విజయం సాధించిన అభ్యర్థులకు మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శాలువా కప్పి సన్మానించారు.

## కార్పొరేటర్ ధర్పల్లి సమయస్ఫూర్తితో తప్పిన పెను ప్రమాదం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సరూర్నగర్ నగర్ పోస్ట్ ఆఫీస్ నుంచి గ్లోబల్ హాస్పిటల్ వెళ్లే మార్గంలో మణిపురి కాలనీ వద్ద మంగళవారం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఒక్కసారిగా పేలింది. స్థానికులు కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి కి సమాచారం అందించారు. వెంటనే స్పందించి ఎలక్ట్రికల్ అధికారులకు, పోలీస్,ఫైర్ అధికారులకు అప్రమత్తం చేసి మంటలను అర్పించారు. ఎవరికీ ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. ఎలక్ట్రికల్ ఏడి హనుమంత్ , ఏ ఈ నాదీమ్ , ఫైర్ అధికారులు శ్యామ్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, నరేందర్ వున్నారు.

## కుటుంబ సమేతంగా శ్రీ వారిని దర్శించుకున్న సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్



నల్లకుంట, మేజర్ న్యూస్‌బీ తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు శ్రీ వరాహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం తిరుపతిలోని గోవిందరాజస్వామి దేవాలయం, కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం, పద్మావతి అమ్మవారి ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు

# నేడు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి రైల్వే టర్మినల్ వద్ద మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరగనున్న ఈ ధర్నాకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 6వ తారీఖున ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులు మీదుగా ఈ రైల్వే టర్మినల్ ను ప్రారంభించు కోవడం జరిగిందన్నారు. దీంతో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు పెరిగారు, రైళ్లు రాకపోకలు ప్రారంభ మైనా యి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ ఎంసి ఇప్పటివరకు కనీసం వీధి లైట్లు కూడా ఏర్పాటు చేయలేదని, బస్సుల సంఖ్య పెంచలేదని , పలు డిపోల నుంచి బస్సులు నడపడం లేదని, స్టేషన్‌కు దారి అని సూచిస్తూ బోర్డులను కూడా ఏర్పాటు చేయలేదన్నారు. స్టేషన్ కు దారి నిర్మాణం పూర్తి చేయలే దన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ధర్నాను విజయ యవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తగ్గేదే లే.. అంటున్న అక్రమ కల్ప స్మగ్లర్లు

**- అధికారుల జాడ ఎక్కడ అంటున్న ప్రజలు -పచ్చని చెట్లపై గొడ్డలి వేటు- పర్యావరణానికి రక్షణ ఏది ? - అందరి అండదండలు ఉన్నాయి అంటున్న కల్ప స్మగ్లర్లు - పుష్ప సినిమా తలపిస్తున్న అక్రమ కల్ప రవాణా స్మగ్లింగ్... - యతేచ్ఛగా కల్ప రవాణా చేస్తున్న అక్రమార్కులు- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు**

రేగోడు మేజర్ న్యూస్: పచ్చని చెట్లపై గొడ్డలి వేటు పడడం తో రేగోడు మండలంలో అక్రమ కల్ప దందా జోరుగా కొనసాగుతుందని, పర్యావరణానికి రక్షణ ఏది అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందరి అండదండలు ఉన్నాయి.. తగ్గేదే లేదంటు అక్రమార్కులు చెట్లను నరికి కల్ప తరలిస్తున్నా రు. ప్రభుత్వ సెలవు దినాలు, ఇతర రోజుల్లో పగలు ట్రాక్టర్లలో



రెండు మూడు చోట్ల కల్పను డంపింగ్ చేసి , పగలు లోడ్ చేసిన అనంతరం రాత్రి వేళల్లో లారీల్లో మండల కేంద్రమైన రేగోడుతో పాటు రేగోడు మండలంలోని ఇతర గ్రామాల నుండి అక్రమ కల్ప రవాణా ప్రభుత్వ కార్యాలయాల ముందు నుండే వాల్టా చట్టానికి విరుద్ధంగా జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. యదేచ్ఛగా కల్ప రవాణా చేస్తున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఓవర్ లోడ్ తో అక్రమ కల్ప రవాణా చేస్తున్న స్మగ్లర్లకు మూడు పూలు ఆరు కాయలుగా మారింది. గత కొన్ని నెలలుగా ఈ దందా నడుస్తున్నా అధికారుల జాడ ఎక్కడ..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చెట్లను నరికి వేయాలంటే సంబంధిత శాఖ కార్యాలయంలో తగు రుసుము చెల్లించి, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే చెట్లు నరికివేత, రవాణా వే బిల్లు తీసుకొని కల్ప రవాణా చేయాలి అని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అక్రమార్కులు ఒక రవాణా వే బిల్లు పై పదుల సంఖ్యలో అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపనులు ఉన్నాయి. జిల్లా అధికారులు



స్పందించి అక్రమ కల్ప రవాణాను అరికట్టి పర్యావరణాన్ని రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమేష్ వివరణ కోరగా నీలగిరి, సుబాబులు, చెట్టుకు 50 రూపాయల రుసుము, వేప ,చింత ,మామిడి చెట్లకు 500 రూపాయల రుసుము చెల్లించి అనుమతులు తీసుకోని చెట్లను నరకాలని అన్నారు. అనుమతులు లేకుండా చెట్లను నరుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎఫ్ఆర్ఓ వికాస్ వివరణ కోరగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ పేర్కొన్నారు.

## నాయి బ్రాహ్మణులు అన్ని విధాల అభివృద్ధి చెందాలి : జిల్లా అధ్యక్షులు నాగభూషణం

**- సర్పంచుల ఐక్య వేదిక మాజీ అధ్యక్షులు అందోల్ కృష్ణ**
**- చౌటకుర్ మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నిక**

పుల్కల్ మేజర్ న్యూస్బీ చౌటకుర్ మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుల నాగభూషణం నాయి, పుల్కల్ మండల అధ్యక్షులు హరీష్ ,చౌట్కూరు మండల నూతన అధ్యక్షుడు గంగారం, గౌర అధ్యక్షులు మహేష్ , ఎన్నికయ్యారు ప్రత్యేక ఆహ్వానితులు రాష్ట్ర సర్పంచుల ఐక్యవేదిక మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ అందోల్ కృష్ణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అన్ని విధాల ఎదగాలని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు అందోల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంత్రివర్యుల దృష్టికి నాయి బ్రాహ్మణుల సమస్యలు తీసుకెళ్తానని కృష్ణ తెలిపారు. అంతకుముందు నాయి బ్రాహ్మణ సంఘం తరఫున కృష్ణకు ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో చౌటకూర్ కాంగ్రెస్ పార్టీ ఉ



పాధ్యక్షుడు మహేష్ గౌడ్, పాలుపంచుకొని నాయి బ్రాహ్మణుల వెంబడి నిలబడతానని వారి సమస్యల కోసం వారి వెంట నడుస్తానని తన వంతు సహాయం చేస్తానని తెలిపారు నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు మాట్లాడుతూ నేనున్నాను అని చెప్పి ధైర్యం ఇచ్చినటువంటి అందోల్ కృష్ణ కు మరి మహేష్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని పిలవగానే వచ్చినందుకు నాయి బ్రాహ్మణ సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## వట్టిపల్లి మండల కేంద్రంలో భూభారతి చట్టం ,20 25 పై అవగాహన సదస్సు

వట్పల్లి .సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండల కేంద్రంలో వెంకట క్వాజా ఫంక్షన్ హాల్ నందు,భూభారతి చట్టం 20 25 పై జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జ్యోతిని వెలిగించి ,తెలంగాణ గీతం ఆలపించిన తర్వాత సభను ప్రారంభించినారు. రైతులకు చక్కటి సూచనలు, సలహాలు తెలియజేసినారు .ధరణిలో మార్పులు చేర్పులకు అవకాశం లేకుండెను ,కానీ భూభారతి చట్టం ప్రకారం ఐదు లక్షల లోపు భూవివాదాలు ఆర్డిఓ ఆధ్వర్యంలో ,5 లక్షల దాటిన వివాదాలు కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించబడతాయి అన్నారు. ఫౌతి, సాదా బైనామాలు, పరిష్కార మార్గాలు సుగమమైనాయి అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సేవ అందుబాటులో ఉందన్నారు.రైతులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు. భూమి అమ్మినా కొన్న ,సర్వేయర్ సర్వే నిర్ధారించిన తర్వాత మాత్రమే, రిజిస్ట్రేషన్ ,అమలు చేస్తామన్నారు. రికార్డులొతప్పుల సవరణకు అవకాశం ఉన్నది అన్నారు.



ఇట్టి సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ,అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ ,ఎమ్మార్వో, ఎంపీడీవో ,ప్రభుత్వ సిబ్బంది, మండల స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి, మండల నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## వట్టిపల్లి మండలం ఎన్ఆర్ఈజీఎస్ పథకం, నాలుగవ విడత, సామాజిక తనిఖీ

వట్టిపల్లి .సూర్య మేజర్ న్యూస్. వట్పల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నాలుగో విడత సామాజిక తనిఖీ 01- 04 - 20 24 నుండి 31- 03- 20 25 వరకు, మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం వారు 22- 04:25 నుండి 29- 4 -20 25 వరకు తనిఖీ నిర్వహించినారు. రూపాయలు మూడుకోట్ల 61 లక్షల 18,859 / ఖర్చు చేసినట్లు తెలిపినారు మస్టరు చక్కగా నిర్వహించాలని. ఒకరికి బదులు ఇంకొకరు పని చేయరాదని, రికార్డులు చక్కగా నిర్వహించాలని, పలు సూచనలు చేసినారు. పని శాతం పెంచాలన్నారు .రైతులు పండ్లతోటలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గొర్రెల ,మేకల, షెడ్లు, ఆవుల కొరకు షెడ్లు ,నిర్మించుకొని లాభం పొందాలి అన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టే బదులు, కల్లాలు నిర్మించుకోవాలన్నారు. సిసి రోడ్ల నిర్మాణాల రికార్డు అందుబాటులో లేదన్నారు .సరిగ్గా రికార్డు నిర్వహించని ,పనులు చూసుకుని కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు



ఇచ్చినట్లు తెలిపినారు. 55వేల రూపాయలు రికవరీచేసినట్లు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో తనకి బృందంతోపాటు ,మండల వివిధ గ్రామాల కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంపీడీవో, ఎంపీవో, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ డిస్పెన్సరికి అద్దె భవనం పరిశీలన, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతరాజుపల్లి వద్ద ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరికి మరో అద్దె భవనంలోకి మారబోతోంది. ఇపుడున్న భవనం యజమాని అద్దె బకాయిలు చెల్లించనందుకు గత నెలలో డిస్పెన్సరికి తాళం వేయగా గత 45 రోజులుగా మూతపడి ఉంటోంది. అయితే ఉన్నతాధికారుల సూచన మేరకు అక్కడే మరో అద్దె భవనంలోకి మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇందులో భాగంగా మంగళవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఈ.ఎస్.ఐ కార్యాలయాన్ని సందర్శించారు. డిస్పెన్సరికి నూతన భవన%శీ% కోసం గల్ల దేవేందరరెడ్డి బిల్డింగ్ ను పరిశీలించారు. నెలకు 30 వేల రూపాయల కిరాయని చెల్లించాలని బిల్డింగ్ యజమాని కోరగా దానికి ఆర్డీవో జవాబిస్తూ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. ఆర్డీవో వెంట బిల్డింగ్ యజమాని ఈ.ఎస్.ఐ డిస్పినరీ సిబ్బంది మరియు డాక్టర్ పాల్గొన్నారు.

## తూప్రాన్ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం తనిఖీ

**రైతులకు ఇబ్బందులు లేకుండా వానాన్ని తెప్పించి ధాన్యం బస్తాలను పరిశీలన డిప్యూటీ.తాసిల్దార్ ప్రభుదాస్**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప దేవాలయం దగ్గర కొనుగోలు కేంద్రం వద్ద అమాలి కూలీలకు రైతులకు వాటర్ సదుపాయాలు కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి ప్రాథమిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద ఎండ దెబ్బ తగలకుండా మౌలిక సదుపాయాలు రైతుల కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు .